


కామారెడ్డిలో ఎండ వేడిమికి చీర కొంగులు, స్కార్ఫ్‌లు కట్టుకుని వెళ్తున్న మహిళలు

ఎండ ప్రచండం

- జిల్లాలో రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- 43 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- ఎండలకు విలవిల్లాడుతున్న ప్రజలు, కూలీలు
- ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకుంటున్న ప్రజలు

కామారెడ్డి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): రోజురోజుకూ సూరీడు నిప్పులు కురిపిస్తుండడంతో ప్రజలు వేడిమి తట్టుకోలేక అల్లాడిపోతున్నారు. ఉష్ణోగ్రతలు క్రమేణ పెరుగుతూ వస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలోనే ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరిగిపోయాయి. మంగళవారం ఏకంగా 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదయింది. వేడిగాలులు కూడా ప్రారంభం కావడంతో ప్రజలు మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి బయటకు పని మీద వెళ్దామంటే అమ్మో ఎండ అని జంకుతున్నారు. ఉదయం 9 గంటలు దాటగానే మండే అగ్ని గోళంలా తయారవుతున్నాడు సూర్యుడు. సాయంత్రం ఐదారు గంటలు అయితే గాని ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందటం లేదు. ఏప్రిల్ నెలలోనే ఎండ వేడిమి ఇలా ఉందంటే మే నెలలో ఎలా ఉంటుందో తలచుకుంటేనే భయమేస్తోంది. ప్రజలు ఎండవేడి నుంచి ఉపశమనం పొందేందుకు రకరకాల ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. పండ్ల అమ్మకాలు చేసుకునే వీధి వ్యాపారులు గొడుగులు అడ్డం పెట్టుకుని వ్యాపారం సాగిస్తున్నారు. ఫ్రిజ్, కూలర్, ఏసీల కొనుగోలు మార్కెట్‌లో పెరిగిపోతు న్నాయి. ధరలు ఎంతని కూడా చూడకుండా కొనేస్తున్నారు. చిన్నపాటి సమయమైన కరెంట్ పోతే విసనకర్రలకు పని చెబుతున్నారు. అత్యవసర సమయంలో బయటకు రావాల్సి వస్తేనే బయటకు వెళ్తున్నారు. వాహనాలపై వెళ్లే వారైనా, నడుచుకుంటూ వెళ్లేవారైనా సరే ముఖాలకు స్కార్ఫ్‌లు, ఖర్చీఫ్‌లు కట్టేస్తున్నారు. వేడి గాలులు, వడగాలులు తగలకుండా ముఖాలకు చుట్టేసుకుంటు రక్షణ పొందుతున్నారు. ఇటు మరోపక్కా ప్రజలు చల్లని పానీయాలపై దృష్టి పెట్టారు. రోడ్ల పక్కన జ్యూస్‌లు, మజ్జిగ, పుచ్చకాయల అమ్మకాలు ప్రారంభమయ్యాయి.



ఎండవేడితో నిర్మానుష్యంగా ఉన్న దోమకొండలోని ప్రధాన రోడ్డు

పగలు ఎండ.. రాత్రి ఉక్కపోత

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలు ఉక్కబోతతో అల్లాడుతున్నారు. వారం క్రితం వరకు పగటివేళ ఎండకాసిన.. రాత్రి సమయంలో మాత్రం చలి గాలులు వీచాయి. దీంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. అయితే ప్రస్తుతం వాతావరణంలో మార్పు వచ్చింది. పగటిపూట ఎండలు దంచి కొడుతుండగా రాత్రి వేళలో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు దాహంతో ఇబ్బంది పడుతున్నారు. మండుటెండలు మొదలవడంతో నిరాశ్రయులు, కార్మికులు, ఫుట్‌పాత్ వ్యాపారులు, ట్రాఫిక్ పోలీసులు నానా యాతన పడుతున్నారు. రాబోయే రోజుల్లో వడగాలులు కూడా వీచే అవకాశాలున్నాయంటూ వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండా ల్సిన అవసరం ఉంది.

వడదెబ్బ లక్షణాలు.. ముందు జాగ్రత్త చర్యలు

వేసవిలో ఎక్కువ మంది వడదెబ్బ బారిన పడుతుంటారు. పిల్లల నుంచి పెద్దవారి వరకు వడదెబ్బ బారిన పడి ప్రాణాలను సైతం కోల్పోతుంటారు. దీంతో వైద్యఆరోగ్యశాఖ అధికారులు వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేస్తున్నారు. వడదెబ్బ తగిలినప్పుడు తీవ్రమైన శరీర ఉష్ణోగ్రత పెరిగి తల నొప్పి రావడం, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక ఎండిపోవడం, చర్మం ఎండిపోవడం, నీరసంగా ఉంటూ తడబడటం, శరీరం నీటి శాతం కోల్పోవడం, మూత్రం పసుపు రంగులో ఉండి మంటగా రావడం, పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి చేరడం లాంటివి ఉంటాయి అలాంటప్పుడు వడదెబ్బ తగిలినట్టు గుర్తించాలి. ఇలా వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా చల్లని గాలి ఉన్న నీడ ప్రదేశానికి తరలించి దుస్తులు వదులుచేసి చల్లని గాలి తగిలేలా చేయాలి. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్నరోగికి నీరు తాగించకూడదు. వీలయినంత త్వరగా దగ్గరలోని ఆసుపత్రికి తరలించాలి. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నీరు, పళ్ల రసాలు, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. నలుపు మందంగా ఉండే వాటికి బదులు లేత రంగుల్లో లభించే తేలికైన కాటన్ దుస్తులను ధరించాలి. రోజు కనీసం 15 గ్లాసుల నీళ్లు తాగాలి. ఆహారం తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు తీసుకోవాలి. ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలి.

జిల్లాలో నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా ఉన్నాయి

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
కొల్లూర్	43.6	25.1
రామారెడ్డి	43.6	26.8
సోమూర్లు	43.4	29.5
ఎల్పుగొండ	43.3	24.5
కామారెడ్డి	43.2	29.2
బిచ్కుంద	43.3	26.7
మేనూర్	43.2	26.4
సర్వాపూర్	43.1	25.6
బీర్కూర్	43.0	24.5
జుక్కల్	43.0	27.3
తాడ్వాయి	43.0	28.9
సదాశివనగర్	42.8	27.7
లింగంపేట	42.8	27.0
డోంగ్లీ	42.7	26.0
నస్రూల్లాబాద్	42.7	25.1
దోమకొండ	42.6	24.6
పాత రాజంపేట	42.5	27.4
బొమ్మన్‌దేవునిపల్లి	42.4	23.9
పెద్దకొడప్‌గల్	42.3	27.3
రామలక్ష్మణ్‌పల్లి	42.2	25.5
ఆర్గొండ	42.2	26.5
గాంధారి	42.2	26.0
పుల్కల్	42.0	26.8
ఇసాయిపేట	41.8	25.1



కామారెడ్డిలో గొడుగు నీడలో పండ్లు అమ్ముతున్న మహిళలు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

30 లోపు ఇందిరమ్మ ఇళ్ల

దరఖాస్తుదారులను పరిశీలించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఈనెల 30లోపు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల క్షేత్ర పరిశీలన చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుంచి సీఎస్ శాంతికుమారి, మున్సిపల్ కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్‌శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్‌లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతిపై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు ప్రజాప్రభుత్వం రూ.5 లక్షలను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సాయం చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల అందిస్తుందని తెలిపారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500ల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేకాధికారిని నియమించాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల జాబితాలను ఎంపిక చేయాలని, ప్రతీ 200 ఇళ్లకు ఒక ప్రత్యేకాధికారిని నియమించి ఏప్రిల్ 30లోపు మరోసారి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని తెలిపారు. పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి రూ.1లక్ష ఇటీవలే విడుదల చేశామని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతీ మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో ఉంచాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు పూర్తిచేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్‌లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపాదికన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లం ఏరియాల్లో జీప్లస్ 3 మోడల్‌లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడుతల్లో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25 శాతం రాయితీని అందించామని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని తెలిపారు. ఇక రాయితీ గడువు పొడిగించే అవకాశం లేదని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద లింగంపేట మండలంలో భూ భారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మండలంలో 23 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని నేటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు నిర్వహించామని తెలిపారు. సమస్యలపై 810 దరఖాస్తులు వచ్చాయన్నారు.



పెద్దమల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

జిల్లా సహకార అధికారి రామ్మోహన్

భిక్కనూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రికార్డులను, కొనుగోలు కేంద్రం వద్ద సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన రైతు ఖాతాలో వెంటనే డబ్బులను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారి రమేష్, మానిటరింగ్ అధికారి నగేష్, విండో చైర్మన్ రాజాగౌడ్, విండో సీఈవో మోహన్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు భూ భారతిపై అవగాహన సదస్సు

సదాశివనగర్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ రైతువేదికలో బుధవారం భూ భారతిపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ గంగాసాగర్ తెలిపారు. ఆర్‌ఓఆర్ చట్టం 2025పై రైతులకు అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి మండల ప్రజలు అధికసంఖ్యలో హాజరై అన్ని వివరాలను తెలుసుకోవాలని తెలిపారు.

గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి : కలెక్టర్

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): గర్భిణి, బాలింతలు సరైన పోషకాహారం తీసుకో వాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 7వ జాతీయ పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మొదటి 1000 రోజుల్లో గర్భిణి, బాలింతలు, చిన్నారులు తీసుకునే ఆహారం వారి సరైన పెరుగుదలకు దోహదం చేస్తుందని తెలిపారు. చిన్నారులకు అంగన్‌వాడీలో అందిస్తు న్న పోషకాహారంతో పాటుగా ఇంటి వద్ద కూడా సరైన పోషకాహారం అందించాలని తెలిపారు. పిల్లల యొక్క పెరుగుదల పర్యవేక్షణలో ఖచ్చితమైన ఎత్తు, బరువులను గుర్తించి ఆ వివరాలను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని, తప్పుడు వివరాలను నమోదు చేయవద్దని సూచించారు. లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అనంతరం అధికారులు లబ్ధిదారుల చేత పోషణ ప్రతిజ్ఞ చేయించారు. సామూహిక సీమంతాలు, అన్నప్రసాన చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, చందర్‌నాయక్, పీడీ ప్రమీల, సీడీపీవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు పోషకాహారం అందిస్తున్న కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్

భూగర్భ జల సంరక్షణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి

భూగర్భ జలాల సంరక్షణకు అవసరమైన కట్టడాలు నిర్మించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ అన్నారు. మంగళవారం డిస్ట్రిక్ లెవల్ వాచ్‌డాగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. మూడు మున్సిపాలిటీల్లో కురుస్తున్న వర్షపు నీటి సంరక్షణపైన చర్యలు, వాటిపై సర్వే నిర్వహించి సమాచారం తెలుపాలని కమిషనర్లను ఆదేశించారు. ఈ వేసవి కాలంలో భూగర్భ జలాలు సంరక్షణ కట్టడాలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని డీఆర్‌డీవోను ఆదేశించారు. వాగులను గుర్తించి వాటిపైన అడ్డగా రాతి కట్టడాలను నిర్మించాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌ను కలెక్టర్ ఆదేశించారు. రాబోయే ఎండా కాలంలో భూగర్భ జలాల సంరక్షణ కోసం పాంపాండ్స్, బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్, ఇంకుడు గుంతలు, సాసర్‌పిట్ ఎక్కువ నిర్మించాలని, వచ్చే వర్షాకాలంలో ప్రతీ వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టే విధంగా యాక్షన్ ప్లాన్ చేయాలని ఆదేశించారు.

ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ

భిక్కనూరు: ఆధార్ తరహాలో రైతులకు త్వరలో భూదార్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలోని రైతువేదికలో భూ భారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి స్థానంలో ఈ నెల 14న ప్రారంభమైన భూ భారతి చట్టంపై ప్రతీ గ్రామంలోని రైతులకు, ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టంలో అన్ని రకాల అప్లికేషన్‌లు ఉన్నా యని, హక్కుల రికార్డుల్లో సవరణలు చేసుకోవ చ్చునని, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందన్నారు. పాస్ పుస్తకాల్లో భూమి పటం, భూముల సమస్యలను పరిష్కరించడానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందన్నారు. తహసీల్దార్ చేసిన మ్యూటేషన్‌లు, జారీ చేసిన పాస్ పుస్తకాలపై ఎలాంటి అభ్యంతారాలున్నా ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవచ్చునని, ఆర్డీవో ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలుంటే కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని, కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతారాలుంటే ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకోవచ్చునని సూచించారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని, ఈ చట్టంలో ఎలాంటి అభ్యంతరాలు, అనుమానాలు ఉన్నా నివృత్తి చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, ఆర్డీవో వీణ, తహసీల్దార్ శివప్రసాద్, డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, ఏవో శోభ, సిబ్బంది, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో జిల్లాకు 33వ స్థానం

- జిల్లాలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో 50 శాతం దాటని ఉత్తీర్ణత
- ఫస్టియర్‌లో 50.09 శాతం, సెకండియర్‌లో 56.38 శాతంతో విద్యార్థుల ఉత్తీర్ణత
- ఉత్తీర్ణత సాధించిన 8,732 మంది విద్యార్థులు
- మొదటి, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో బాలికలదే పైచేయి

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా 33వ స్థానంలో నిలిచింది. గత సంవత్సరం కంటే రెండు స్థానాలు పుంజుకున్నప్పటికీ ఇంటర్ ఫలితాల రేటు అంతంత మాత్రంగానే నమోదయింది. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో 50 శాతం లోపు ఉత్తీర్ణత నమోదు కాకపోవడం గమనార్హం. ఇక జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండియర్ జనరల్, ఒకేషన్‌లలో 16,462 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 8,732 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 8,740 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4,378 మంది పాస్ కాగా 50.09 శాతం ఉత్తీర్ణత వచ్చింది. ద్వితీయ సంవత్సరంలో 7,722 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4,354 మంది పాస్ కాగా 56.38 శాతం ఉత్తీర్ణత వచ్చింది.

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 56.38 శాతం ఉత్తీర్ణత

ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విద్యార్థులు 56.38 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 7,722 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 4,354 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 3,580 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఇందులో 1,569 మంది విద్యార్థులు పాస్ కాగా 43.83 శాతంతో ఉత్తీర్ణుల య్యారు. బాలికలు 4,142 మంది పరీక్షలకు హాజరు కాగా 2,785 మంది పాస్ కాగా 67.24 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బాలుర కంటే బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణత సాధించినట్లు తెలుస్తోంది. ఒకేషనల్‌లో ద్వితీయ సంవత్సర విద్యార్థులు 1,237 మంది పరీక్షలు రాయగా 792 మంది విద్యార్థులు పాసవ్వగా 64.3 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 554 మంది పరీక్షలు రాయగా 222 మంది విద్యార్థులు పాస్ కాగా 40.07 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 683 విద్యార్థులు పరీక్ష రాయగా 570 మంది విద్యార్థినులు పాస్ కాగా 83.46 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మొదటి సంవత్సరంలో 50.09 శాతం ఉత్తీర్ణత

గత సంవత్సరం 35వ స్థానంలో ఉండగా ఈ సంవత్సరం 33వ స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరంలో మొత్తం 8,740 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 4,378 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 4,053 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఇందులో 1,496 మంది పాస్ కాగా 36.91 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 4,687 మంది పరీక్షలు రాయగా ఇందులో 2,882 మంది పాస్ కాగా 61.49 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో బాలికలదే ఉత్తీర్ణత శాతం ఎక్కువగా నమోదయింది. ఇక ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి మొదటి సంవత్సర విద్యార్థులు 1,912 మంది పరీక్షలు రాయగా 1,035 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 934 మంది పరీక్షలు రాయగా 327 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 978 విద్యార్థులు పరీక్ష రాయగా 708 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు.

ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించిన విద్యార్థినులు



నేహ



డి.రచన



వైష్ణవి

బైపీసీ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులు



పూర్వజ, 994/1000



సాయిరిష్వితారెడ్డి, 993/1000



భాగ్యలక్ష్మీ, 992/1000

ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలు కళాశాలల విద్యార్థులు

ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ప్రభుత్వ కళాశాలల విభాగంలో బిచ్కుంద ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థానంలో నిలిచింది. బిచ్కుంద ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి మహ్మద్ అవాజ్ 984/1000, బిచ్కుంద ఉర్దు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి మదియాబేగం 933/1000, కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సంధ్యరాణి 935/1000 మార్కులు సాధించారు. సాందీపని విద్యాసంస్థల్లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో నేహ, రచనలు రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మొదటి ర్యాంకు సాధించారు. అమూల్య 993, విష్ణుప్రియ 993, బైపీసీ విభాగంలో సాయి రిష్వితరెడ్డి 993, భాగ్యలక్ష్మీ 992, సీఈసీ విభాగంలో ఫర్హానా బేగం మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో మన్య 467, మహతి 466 హర్షిత 466, బైపీసీ విభాగంలో అస్మాజబిన్ 436, సీఈసీ విభాగంలో సాత్విక 491, ఎంఈసీలో గీతిక 463 ద్వితీయ సంవత్సరంలో కేవశ్ జాజు 900 మార్కులు సాధించారు. శ్రీఆర్యభట్ట కళాశాలలో ఎంపీసీ విభాగంలో 992తో స్టేట్ 5వ ర్యాంకు సాధించిన వైష్ణవి, 990 మార్కులు సాధించిన హరిదీప్, వీఆర్‌కే కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ ఇందువర్ష 991 బైపీసీ విభాగంలో పూర్వజ 994, ఎంపీసీ విభాగంలో విద్వేష్ 993, సీఈసీ విభాగంలో నందిని 935, ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 464 శ్రీచరణ్, మైతిలి 467, బైపీసీ విభాగంలో నవోదయ 434, సీఈసీ అనన్య 491, ఎంపీహెచ్‌డబ్ల్యూ 493 మార్కులు సాధించారు.

ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 993/1000 మార్కులు సాధించిన విద్యార్థులు



అమూల్య



విష్ణుప్రియ



మదియా బేగం



విద్వేష్

భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం



మెండోరలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కిరణ్‌కుమార్

మెండోర, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి):భూభారతి పోర్టల్‌లో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని జాయింట్ కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి భూమి హక్కుల చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం జరుగక రైతులు కార్యాలయాల చుట్టు తిరిగేవారని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్తచట్టం భూభారతి ద్వారా రైతులకు సౌలభ్యం ఏర్పడిందన్నారు. సక్సెషన్ విషయంలో సైతం ధరణిలో అప్లికేషన్‌కు అవకాశం లేదని భూభారతిలో చేసుకోవచ్చన్నారు. సక్సెషన్ మ్యూటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసీల్దార్ విచారణ చేసి మ్యూటేషన్ చేయాలని లేకపోతే 31వ రోజు ఆటోమేటిక్‌గా మ్యూటేషన్ అవుతుందన్నారు.భూభారతి చట్టం ద్వారా 90శాతం రైతుల భూసమస్యలకు పరిష్కారం ఇక్కడే జరుగుతుందని 10శాతం మాత్రం ఆర్డీవో కలెక్టర్ స్థాయిలో ఉంటాయన్నారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్‌రెడ్డి,ఎంపీడీవో వనజ,వేల్పూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, సొసైటీ ఛైర్మన్ రాజారెడ్డి, ఆర్ఐ వేణుగోపాల్,చారి,రైతులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయాధికారిగా జీవీఎస్ భరతలక్ష్మీ



న్యాయాధికారికి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న బార్ సభ్యులు

నిజామాబాద్ లీగల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి):జిల్లా ప్రధాన న్యాయాధికారిణిగా జీవీఎస్ భరతలక్ష్మి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని లేబర్ కోర్ట్‌లో ప్రిసైడింగ్ ఆఫీసర్ విధులు నిర్వర్తిస్తున్న ఆమె బదిలీపై జిల్లా ప్రధాన న్యాయాధికారిణిగా వచ్చారు. మంగళవారం తన చాంబర్‌లో జిల్లా బార్ అసోసియేషన్ అధక్షులు మామిళ్ల సాయిరెడ్డి, కార్యదర్శి మాణిక్ రాజు మర్యాదపూర్వకంగా కలిశా రు. అలాగే పలువురు జిల్లా న్యాయవాదులు కూడా ప్రధాన న్యాయాధికారిని కలిశారు

● జిల్లా ప్రధాన న్యాయాధికారిని కలిసిన సీపీ

నిజామాబాద్ అర్బన్: జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన భరతలక్ష్మిని మంగళవారం పోలీస్ కమిషనర్ సాయిచైతన్య కోర్టు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు మొక్కను అందజేశారు. జిల్లా న్యాయాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయులతో సబ్ కలెక్టర్ సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్‌రూరల్,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ, మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం తెలుగు, ఉర్దూ మాధ్యమాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెలలో నిర్వహించిన బేస్ లైన్ పరీక్ష ఫలితాలలో అక్టోబర్ నెలలో నిర్వహించిన మిడ్ లైన్ పరీక్ష ఫలితాలు, మార్చిలో నిర్వహించిన ఎండ్ లైన్ పరీక్షలలో వచ్చిన విద్యార్థుల ఫలితాల వివరాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్, ఆరీఫోద్దీన్, స్వరూప, సీఆర్‌పీలు విజయ్, యూసుఫ్, బాబు, విజయ్, రేఖ, శివానంద్, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ జోత్స్న

ఆర్మూర్ రూరల్, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): ప్రజలు ఆర్టీసీ సేవలు వినియోగించుకొని ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేయాలని రీజనల్ మేనేజర్ జాస్నా అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో మంగళవారం గ్రామ కమిటి, గ్రామ ప్రజలతో ప్రయాణీకుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీపై ఆధరణ పెరిగిందని అదేవిధంగా పురుషులు కూడా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ముందస్తు టికెట్ బుకింగ్ సౌకర్యం నిజామాబాద్ రీజియన్‌లో కార్గో పార్సిల్ సేవలతో పాటు పెళ్లిలు శుభకార్యాలకు అద్దె బస్సుల సౌకర్యం కలిస్తున్నామన్నారు. ప్రయాణీకులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని రీజనల్ మేనేజర్ జోస్నా కోరా రు. సమావేశంలో డిప్యూటి రీజనల్ మేనేజర్ మధుసుధన్, ఆర్మూర్ ఆర్టీసీ డీఎం రవికుమార్, ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నందిపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తల్వేద, చౌడమ్మ కొండూర్ గ్రామాలలో మంగళవారం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కును నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతున్న బాధితురాలు సంటోళ్ళ చంద్రవ్వకు రూ.60వేల చెక్కును, అలాగే గంగనోళ్ళ దీపకు రూ.17వేలు చెక్కులను ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ పండ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవిదాస్ గౌడ్, సంజీవ్, ఏర్రోళ్ల రవి, గంగసాయిలు, గంగయ్య, మెండు శ్రీకాంత్, గొల్ల మల్లేష్, చిరంజీవి, చోటు తదితరులు ఉన్నారు.

దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా మారింది

● పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని.. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి పథకాలపై దేశవ్యాప్త చర్చ జరుగుతోందని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం నిజామాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల శ్రేయస్సును గాలికి వదిలేశారని, రైతులకు బీఆర్ఎస్ నేతలు చేసింది శూన్యమన్నారు. అలాంటి ఆ పార్టీ నేతలు ప్రస్తుతం రైతుల గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు వరికుప్పల మీద ప్రాణాలు వదిలిన ఘటనలను ఇంకా ప్రజలు మరిచిపోలేదన్నారు. రైతులకు బేడీలు వేసి నడిపించిన ఘటనలు వారి పాలనలో ఎన్నో ఉన్నాయన్నారు. రైతుల మీద లాఠీ చార్జీ చేసిన ఘటనలు బీఆర్ఎస్ పాలనలో కొనసాగాయన్నారు. ప్రధాని నరేంద్రమోదీ రైతులకు వ్యతిరేకంగా నల్లచట్టాలు తెచ్చి వారిని కష్టాల పాలు చేస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు పలికిందన్నారు. ఆ విషయాన్ని రైతులు ఇప్పటికీ మరిచిపోలేదన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను కేంద్రం వెనక్కు తీసుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఉద్యమమే చేసిందన్నారు. బీఆర్ఎస్ మనుగడ కోసం మాత్రమే రజతోత్సవ సభను నిర్వహిస్తున్నారని, అలాంటి వారిని పట్టించుకునే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఆ పార్టీకి జనంలో ఆదరణ లేదన్నారు. కేసీఆర్, కేటీఆర్ పదేళ్లలో జనానికి చేసింది శూన్యమన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో లోపాయికారీగా ఒప్పందం చేసుకొని ఒక్కసీటు కూడా సాధించలేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్లు మానాల మోహన్ రెడ్డి, తాహెర్ బిన్ హందాన్, డీసీసీబీ ఛైర్మన్ కుంట రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

మత్తు పదార్థాల సరఫరాపై ఉక్కుపాదం మోపాలి

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



రివ్యూ సమావేశంలో ఎక్సైజ్ పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్‌రూరల్,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల సరఫరాపై ఎక్సైజ్ పోలీసులు, పోలీసులు ఉక్కుపాదం మోపాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి మత్తు పదార్థాలు సరఫరా కాకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టి జైలుకు పంపాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత ఎక్సైజ్ పోలీసులపైనే ఉందన్నారు. మత్తు పదార్థాల సరఫరా అడ్డాలు, నిల్వ చేసే చోట్లను ప్రత్యేకంగా ఒక టీమ్ ఏర్పాటు చేసి వాటిని గుర్తించి మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలన్నారు. మత్తు పదార్థాల సరఫరాపై ఉక్కుపాదం మోపి యువతను కాపాడాల్సిన బాధ్యత ఎక్సైజ్ పోలీసులపై ఉందన్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఎక్సైజ్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో పాత రోడ్డు భవనాల అతిథి గృహంలోకి ఎక్సైజ్ కార్యాలయాన్ని మార్చారు.

● పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న యువత

పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బోధన్ గ్రంథాలయాన్ని అదనంగా నిర్మించిన గదులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతతో మాట్లాడారు. సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఏకాగ్రతతో చదివి లక్ష్యాన్ని సాధించాలని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు అవసరమైన వనరులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాయాలు అని గ్రంథాయాలలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే మరి కొన్ని పుస్తకాలను కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువత వాటిని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలన్నారు.

● సొంతింటి కలను నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే..

సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని 10, 11, 15 వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ఇళ్లు లేని నిరుపేదల వివరాలు తెలుసుకుని వారితో మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు సొంత స్థలం,ఇళ్లు నిర్మించుకునేందుకు ఉన్నదా లేదా అనే అంశంపై ఆరా తీశారు. వారి ఆర్థిక పరిస్థితులపై వాకబు చేసి ఇళ్లు నిర్మించుకునేందుకు ఆసక్తి ఉందా అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం 5సంవత్సరాలుగా బోధన్‌లో ఒక్క ఇంటిని కూడా అందించలేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సొంతింటి కలను ఇళ్లు నిర్మించుకుని లబ్దిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ పోలీసు అధికారులు మల్లారెడ్డి, డీసీ సోమిరెడ్డి, సీఐ భాస్కర్ రావు, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, పట్టణ సీఐ వెంకట నారాయణ, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నాగేశ్వర్ రావు, శరత్ రెడ్డి, దాము, హరికాంత్ చారి, పోల్, అల్లె రమేష్, సంజీవ్ రెడ్డి, గుండెటి శంకర్, తలారి నవీన్, జహీర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

ఘనంగా లెనిన్ జయంతి ఉత్సవాలు



నందిపేటలో లెనిన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

నందిపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో లెనిన్ 155వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కె.గంగాధర్ లెనిన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ 1870లో రష్యాలోని సింబర్క్స్ పట్టణంలో జన్మించిన లెనిన్ సోషలిస్ట్ విప్లవం సాధించారని తెలిపారు.మార్క్స్, ఎంగెల్స్ రచనలు అధ్యాయనం చేసి బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి రష్యాలో విప్లవం సాధించినట్లు గంగాధర్ పేర్కొన్నారు.గతంలో ప్రపంచంలోని మూడో భూభాగంలో కార్మికుల అనుకూల రాజ్యాలు నిలిచాయని, చైనా,రష్యా ఇంకాఎన్నోదేశాల్లో కార్మికులు, కర్షకులు, మహిళలు పోరాటాల ద్వారా ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకున్న సంఘటనలను కె.గంగాధర్ గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో నాయకులు సాయరెడ్డి, దేవన్న, నాగరాజు, కృష్ణప్రసాద్, సనత్‌కుమార్, రాకేష్,రాజేశ్వర్, బోజేందర్, ఫరీద్ తదితరులు ఉన్నారు

బోధన్‌రూరల్: ప్రపంచ ప్రథమ సోషలిస్టు రాజస్థాపకుడు లెనిన్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ దోపిడి, పీడన ఉన్న అంత వరకు శ్రామిక వర్గాల ప్రజలను దేశ కాలాలకు అతీతంగా ఆయన స్ఫూర్తిదాయకంగా ఉంటారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్, ప్రజా సంఘాల నాయకులు పోశెట్టి, నాగమణి, అబ్బయ్య, శ్రీను, దశరథ్, కబీర్ ఖాన్, సాయిలు, పోశెట్టి, గంగామణి, లక్ష్మి, సావిత్రి, లింగామణి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు

నవీపేట,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం శివారులో ఈ నెల 18న రోడ్డు పక్కన ధాన్యం ఆరబోసి చెట్టు కింద కూర్చున్న అదే గ్రామానికి చెందిన ఓ మహిళ మెడలో నుండి ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి మంగళ సూత్రాన్ని బలవంతంగా లాక్కెళ్లారని ఎస్ఐ వినయ్ తెలిపారు. నిందితులైన ఇద్దరు యువకులు ఎడపల్లి మండల ఏఆర్‌పీ క్యాంప్‌కు చెందిన సాయి కుమార్, పవన్ కళ్యాణ్ అనే ఇద్దరిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వీరి వద్ద నుండి బైక్, రెండు బంగారు పుస్తెలు, నాలుగు బంగారు గుండ్లను రికవరీ చేయడం జరిగిందని ఎస్ఐ వివరించారు. మహిళలు, యువతులు బంగారు ఆభరణాలను ధరించి బయటకు వెళ్లిన సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ కోరారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

కోటగిరి,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని తహసీల్దార్ తారాబాయి సూచించారు. రుద్రూరు మండల కేంద్రంలోని సమీకృత మండల సముదాయ కార్యాలయంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు.పోషక విలువలతో కూడిన ఆహారం ప్రతిరోజు తీసుకోవాలన్నారు.గర్భందాల్చిన రోజు నుంచి బిడ్డపుట్టిన రెండు సంవత్సరాల వరకు వెయ్యి రోజులు గోల్డెన్ డేస్ అని పేర్కొన్నారు. అనంతరం పలువురు చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు చేశారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త శ్వేత, హెల్త్ సూపర్‌వైజర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనకు డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీ

బోధన్‌రూరల్,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని బస్టాండ్, శక్కర్ నగర్ చౌరస్తా పలు హోటళ్లు, కళాశాలలు, పాన్ షాప్‌లలో సీపీ ఆదేశాల మేరకు డాగ్‌స్క్వాడ్‌తో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. మంగళవారం సీపీ ఆదేశాల మేరకు యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా అసాంఘిక కార్యకలాపాలు కట్టడిలో భాగంగా డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేయడం జరిగిందని వివరించారు.

ఇందూర్ బీఈడీ కళాశాలలో జాబ్‌మేళా

బోధన్‌రూరల్,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఇందూర్ బీఈడీ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇందూర్ విద్యాసంస్థల ఛైర్మన్ కొడాలి కిషోర్ కుమార్ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించడమే ధ్యేయంగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.హెచ్‌డీఎఫ్‌సీ, ఏఎక్స్‌ఐఎక్స్ బ్యాంకుల అధికారులు వివిధ కళాశాలల నుండి వచ్చిన 200మంది విద్యార్థులలో 17మందిని ఉద్యోగులుగా ఎంపిక చేశారని ఆయన వివరించారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్, అప్పాల నాయుడు, టాస్క్ నిర్వాహకులు హన్మంత్ పాల్గొన్నారు.

మహనీయుల జయంతోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

రెంజల్,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): ఈ నెల 30న బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న మహనీయుల జయంతోత్సవాల కరపత్రాలను ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ ఆవిష్కరించారు. సోమవారం మండలంలోని నీలా, పేపర్‌మిల్, కందకుర్తి, సాటాపూర్ గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ కోకన్వీనర్ సీరడి రవి, సింగడే పాండే, మాల మహనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, సిద్ద ప్రభాకర్, పాల్గొన్నారు.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్ 22:(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన దండుగుల తిరుమల్‌కు హత్యకేసులో జీవితఖైదు, వెయ్యి రూపాయల జరిమాన విధిస్తు మంగళవారం నిజామాబాద్‌లోని మహిళ అడిన్షల్ సెషన్స్ జడ్జి పి. శ్రీనివాస్ తీర్పునిచ్చారు. బిక్నూర్ భగబట్టి రాజయ్య తన కూతురు చంద్రకళను 2007 మే 8న పొరిగింటి వారితో గడవ జరగగా తన కూతురిని దండుగుల తిరుమల్ ఆయన భార్య సావిత్రిలు కలిసి గొడ్డలితో తలపై కొట్టి హత్య చేశారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ బస్వారెడ్డి కేసు నమోదు చేశారు. బాధితుల తరపున పబ్లిక్ ప్రాసికుటర్ వసంత్‌రావు వాదనలు వినిపించగా ఇరువురి వాదనాలు విన్న న్యాయమూర్తి నిందితునికి జీవితఖైదు తో పాటు రూ.ఐదువెయ్యిల జరిమాన విధిస్తు జరిమాన కట్టని యెడల మరో ఆరునెలల జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్ 22:(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని యోగేశ్వర్ కాలనీలో మంగళవారం ఉదయం తాళం వేసిన ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. ఇంటియాజమాని తొగటి భూమేశ్వర్ ఉదయం 9గంటలకు తన ఇంటికి తాళం వేసి మామిడిపల్లిలోని వృద్ధాశ్రమానికి వెళ్లగా అదును చూసిన దొంగలు ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువాలో దాచిఉంచిన ఐదుతులాల బంగారు ఆభరణాలు, ఎనిమిదివందల గ్రాముల వెండి ఆభరణాలు ఎత్తుకె ళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఒకరికి రెండు రోజుల జైలుశిక్ష

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్ 22:(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మదిన హోటల్‌ను అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచిన షెక్‌మజిద్‌కు రెండు రోజుల శిక్షను విధిస్తు ఆర్మూర్ మార్నింగ్‌కోర్టు మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ మంగళవారం తీర్పునిచ్చినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.

బాలుడిపై కుక్కల దాడి

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్ 22:(ఆంధ్రజ్యోతి):పట్టణంలోని ఆలూర్ రోడ్ 11వ వార్డులో శ్రేయాన్స్ అనే బాలుడిపై మంగళవారం వీధి కుక్కలు దాడికి పాల్పడ్డాయి. ఇంట్లో స్నానం చేసి బయట నిలబడిన బాలుడిని వీధి కుక్కలు దాడి చేయగా స్థానికులు గమణించి కుక్కలను తరమివేయడంతో బాలుడికి ముఖంపై తీవ్రగాయాలయ్యాయి. ప్రభుత్వ ఆసుప త్రికి తీసుకువెళ్లగా ప్రథమ చికిత్స నిర్వహించి జల్లా ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. అలాగే పట్టణంలో మరో ప్రాంతంలో ఒకవ్యక్తిపై కుక్కలు దాడిచేసి ఇదేవిదంగా గాయపర్చాయి.ఇప్పటికైనా కుక్కలను పట్టుకొని వాటిని తరలించాలన్నారు.

చెరువులో పడి ఒకరి మృతి

ఆర్మూర్‌టౌన్,ఏప్రిల్ 22:(ఆంధ్రజ్యోతి):పట్టణంలోని గూండ్ల చెరువులో పడి ఇందల్వాయి మండలం గౌరారం గ్రామానికి చెందిన ముద్దంగుల రమేష్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా బతుకు తెరువుకోసం అంకాపూర్ గ్రామానికి వచ్చి పశువులను మేపుతున్న రమేష్ చెరువులో పడిన పశువును కాపాడే ప్రయత్నంలో చేపలవల తట్టుకొని ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎఎస్సై చిన్నయ్య పోలీసులు సిబ్బందితో పరిశీలించి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య అపర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

టీడీపీ సభ్యత్వ నమోదుతో బీమా వర్తింపు

● జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ దేగాం యాదాగౌడ్



నందిపేటలో టీడీపీ సభ్యత్వ బీమా కార్డులను పంపిణీ చేస్తున్న యాదాగౌడ్

నందిపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి):తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న క్రియాశీల కార్యకర్తలకు రెండేళ్ల పాటు రూ.5లక్షల బీమా సౌకర్యం వర్తిస్తుందని టీడీపీ జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ దేగాం యాదాగౌడ్ తెలిపారు. మంగళవారం నందిపేట మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు బీమా కార్డులు, ట్యాగ్‌లు, ఐడెంటీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా దేగాం యాదాగౌడ్ మాట్లాడుతూ బీమా కార్డులను జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని సూచించారు. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టుకోవడానికి డబ్బులు, నిరుద్యోగులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ దేగాం యాదాగౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు దంతాల ఆనంద్, హడక్ కమిటీ సభ్యులు జ్యోతి నారాయణ, గీతాకార్మిక కమిటీ అధ్యక్షుడు లక్ష్మి నారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు పీరాజీ రాజశేఖర్, మాజీ సర్పంచ్ ఆమంద్ మల్లేష్, నాయకులు శ్రీనివాస్, సాయిబాబ, కార్తీక్ తదితరులు ఉన్నారు.

సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



కొత్తపల్లిలో సహపంక్తి భోజనం చేస్తున్న అన్వేష్‌రెడ్డి

ముప్కాల్, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పేదలకుసన్న బియ్యం పంపిణీ చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కోటకాంతరావు ఇంట్లో వారి దంపతుతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం పేద ప్రజల కడుపు నింపుతుందన్నారు.రాష్ట్రంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరు పేదలందరికి పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం కార్యక్రమం చేపటామన్నారు. ఈ పథకం పక్కగా అమలుపర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్‌షాపుల ద్వారా లబ్ధిదారులకు లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ చందరవి, ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాగర్‌రెడ్డి, చిన్నారెడ్డి, దనుష్, శ్రీకాంత్, కాంత రావు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తగిలేపల్లిలో బోనాల ఉత్సవాలు



బోనాలను తీసుకువెళ్తున్న మహిళలు

వర్ని,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): వర్ని మండలం తగిలేపల్లి గ్రామంలో మంగళవారం బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గజ్జెలమ్మ, ఊరడమ్మ తల్లి ఆలయాల ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. బోనాల సమర్పణలో భాగంగా అన్ని కులాల వారు ఆలయాల వద్ద మేకలను బలి ఇచ్చారు. బోనాలతో తీసుకొచ్చిన జలాలను అమ్మవార్లకు జలాభిషేకం చేశారు. వందల సంఖ్యలో మహిళ భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని అమ్మవార్లకు వేడుకున్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

ఏర్గట్ల,ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రానికి చెందిన పలువురు మంగళవారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, బద్దం లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి, ముస్కు మోహన్, కొలిప్యాక రవి, ఎలేటి మోహన్, బద్ధం ముత్యం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి ఐదు రోజుల జైలు

ఎడపల్లి, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి):మద్యం తాగివాహనం నడిపిన వ్యక్తికి బోధన్ కోర్టు ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 20వ తేదీన చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టులో భాగంగా అంబం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడపడంతో అతనిని మంగళవారం బోధన్ కోర్టులో హాజరు పరుచగా న్యాయాధికారి శేషతల్ప సాయి ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మద్యం తాగి ఎవరు వాహనం నడుపొద్దని తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.

కోనాసముందర్‌లో పోలీసు కళాజాత

● సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనాసముందర్‌లో కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి సైబర్ నేరాలు, మారకద్రవ్యాలు, రోడ్డు భద్రత, హెల్మెట్,ఆవశ్యకతమహిళ రక్షణ, సీటీంల పనితీరు తదితర అంశాలపై కళాకారులు పాటల రూపంలో అవగాహన కల్పించగా చట్టాలు, 100 డైల్, అందవిశ్వాసాలపై అవగాహన గ్రామాల భద్రత అన్ లైన్ మెసాలు, విదేశీ ఉద్యోగాలపేర జరుగుతున్న మోసాలు, మాదక ద్రవ్యాల వినియోగంపై చట్టపర శిక్షలు తదిత అంశాలపై ఎస్సై అనిల్ రెడ్డి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాబృదం సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

చౌట్‌పల్లి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌట్‌పల్లి బాలికల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వార్షిక పరీక్షల ఫలితాలను మండల విద్యాధికారి ఎన్ ఆంధ్రయ్య విడుదల చేశారు. ఫలితాలలో ప్రథమ, ద్వితీయ తృయ స్థానాలు సిద్ధించుకున్న విద్యార్థినులకు గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేల్ల శ్రీనివాస్, అమ్మఆదర్శ పాఠశాల ఛైర్మన్ పెంట రమ, బాబయ్య, ఉపాధ్యాయులు మారుతి,అశోక్, గంగాకిషన్, తల్లిదండ్రులు విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

డొంకేశ్వర్,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి):పదవీ విరమణ ప్రతీ ఉద్యోగికి సహజమని డొంకేశ్వర్ ఏంఈవో రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవి విరమణ పొందిన ఉపాధ్యా యు డు సదానందం దంపతులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిపేట మాజీ ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, కుదావన్‌పూర్ సొసైటీ ఛైర్మన్ కార్తీక్ రెడ్డి, కృష్ణారెడ్డి, గంగారెడ్డి, వెంకటరెడ్డి, డాక్టర్ విజయ్, చిన్నారెడ్డి, వినోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వీసీ యాదగిరి రావు

తెలంగాణ యూనివర్సిటీలో అంబరాన్నంటిన సంబరాలు

● ఘనంగా టీయూ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ సంస్కృతిక క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారంరాత్రి ఏర్పాటు చేసిన వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కబడ్డీ భారత టీం ప్రధాన కోచ్ డా.శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక బడ్జెట్ కేటాయించడంతో పాటు క్రీడా వర్సిటీలను ఏర్పాటుచేయడం స్వాగతించాలని పేర్కొన్నారు. క్రీడల్లో విద్యార్థులు రాణించి మానసిక ఉల్లాసం పొందలన్నారు. వీసీ యాదగిరి రావు మాట్లాడుతూ... విద్యాతో పాటు క్రీడా సంస్కృతిక కార్యక్రమాలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ గ్రామీణ వర్సిటీలలో అత్యంత ప్రతిభ గల విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. ఇక్కడి వనరులను ఉపయోగించుకొని అభివృద్ధి చెంది వర్సిటీకి గుర్తింపు తీసుకురావలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్, ప్రొ.లావణ్య, స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకిషన్, ఆడిట్‌సెల్ డైరెక్టర్ చంద్రశేఖర్, కంట్రోలర్ సంపత్, ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ రవీందర్, ప్రొ.కనకయ్య, ప్రొ.ఆరతి, వాసంచంద్రశేఖర్, లక్ష్మణ చక్రవర్తి, ప్రసన్నశీల, సమత, విద్యావర్ధిని, పున్నయ్య, అంజనేయులు, నాగరాజు, ఏఈ వినోద్, సాయాగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



నడిపల్లి పంచాయతీలో పన్నుల వివరాలు తెలుసుకుంటున్న డీఎల్పీవో

నిజామాబాద్ డివిజన్‌లో 99 శాతం పన్నుల వసూళ్లు : డీఎల్పీవో

డిచ్‌పల్లి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ డివిజన్‌లో పనిచేస్తున్న కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది ఇంటిపన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో 99శాతం పన్నులు వసూలయ్యాయని డీఎల్పీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని నడిపల్లి పంచాయతీలో గ్రామ కార్యదర్శి రాధికను పన్నుల వసూళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో కార్యదర్శులు అంకిత భావంతో పని చేసి పన్నుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారని, ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి ప్రస్తుత పరిస్థితుల్లో రాకుండా అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. వ్యవసాయ పంట పొలాలు కోతలు పూర్తి దశ కు చేరడంతో నీటి ఎద్దడి నివారణకు వ్యవసాయ బోర్లను సైతం గ్రామాల అవసరాలకు ఉపయోగించుకునేల సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు డీఎల్పీవో తెలిపారు. ఇటీవల నడిపల్లి తైబజార్ వేలం పాటను దక్కించుకున్న వ్యక్తి పంచాయతీకి డిపాజిట్ డబ్బులు చెల్లించాలని ఆయన సూచించారు. ఆయన వెంట కార్యదర్శి రాధిక, జూనియర్ అసిస్టెంట్ రజత్ కుమార్, బిల్ కలెక్టర్‌లు రాము, సంతోశ్ ఉన్నారు.

ఆంధ్రజ్యోతి పరిశీలన



సిద్ధాపూర్ ఎత్తిపోతల పథకం



మంథని ఎత్తిపోతల పథకం

రైతుల సాగు నీటి కష్టాలను తీరుస్తున్న ఎత్తిపోతలు

● ఎత్తిపోతలతో పంటలకు పుష్కలంగా నీరు ● అన్నదాతలను ఆదుకుంటున్న లిఫ్ట్ ఇరిగేషన్లు ● నందిపేటలో 12 ఎత్తిపోతల పథకాలు

ఆర్మూర్ రూరల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): సాగు నీటి కోసం నానా అవస్థలు రైతులను ఎత్తిపోతల పథకాలు ఆదుకుంటున్నాయి. పంటలు వేసి అరకొర నీరందించే బోర్లపై ఆశలు పెట్టుకుని.. వర్షాల కోసం ఆకాశం వైపు చూసే ఆ నాటి పరిస్థితులు మారాయి. అప్పటి నాయకులు దూరదృష్టితో గోదావరి బ్యాక్ వాటర్ నుంచి ఎత్తిపోతల నిర్మాణాలు చేపట్టడంతో రైతుల సాగు నీటి కష్టాలు తీరాయి. అప్పటి బాల్కొండ నియోజకవర్గంలోని నందిపేట మండలంలో ఎత్తిపోతల పథకాల పరిధిలో వ్యవసాయ రంగానికి సాగునీరు పుష్కలంగా అందుతోంది. ఎత్తిపోతల పథకాలతో పాటు మేజర్ ప్రాజెక్టైన గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 40వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

నందిపేట్‌లో 12 ఎత్తిపోతల పథకాలు

ఉమ్మడి నందిపేట మండలంలో గోదావరి జలాలపై 12 ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేశారు. వన్నెల్ (కే), తల్వేద, సీహెచ్ కొండూర్, బాద్గుణ, సిద్ధాపూర్, నికాల్‌పూర్, డొంకేశ్వర్, మారంపల్లి, దత్తాపూర్, గాదెపల్లి గ్రామాల పరిధిలో లిఫ్టలను ఏర్పాటు చేసి పైప్‌లైన్‌ల ద్వారా రైతులకు వ్యవసాయక్షేత్రాలకు సాగునీరు అందిస్తున్నారు. అదేవిధంగా ఆర్మూర్ మండలం మంథని శివారులో మరో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి మంథని, పిప్రి గ్రామాలకు సుమారు 3వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ఇదే ప్రాంతంలో దేగాం శివారులో సిద్ధాపూర్ ఎత్తిపోతల పథకం ద్వారా దేగాం, ఆలూర్ గ్రామాలలోని సుమారు 2వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ఎత్తిపోతల పథకాల నిర్మాణంకు రైతులు సాగు నీటి కోసం ఇబ్బందులు పడే అవస్థలు తప్పాయి. అప్పటి శాసన సభ్యుడు స్పీకర్ సురేష్‌రెడ్డి 12 ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయించారు. ఒకే మండలంలో 12 ఎత్తిపోతల పథకాలు నిర్మించడం రికార్డుగా చెప్పొచ్చు.



దేగాంలో లిఫ్ట్‌నీటిని పంట పొలాలకు తరలించేందుకు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూటర్

గుత్ప ఎత్తిపోతలతో ద్వారా 40వేల ఎకరాలకు నీరు

నందిపేట మండలం ఉమ్మెడ శివారులో నిర్మించిన గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా ఆర్మూర్, మాక్లూర్, వేల్పూర్, జక్రాన్‌పల్లి, బాల్కొండ మండలాలకు సాగునీరు సరఫరా చేస్తున్నారు. గోదావరి తీరంనుంచి నీటిని లిఫ్ట్ చేసి గుత్ప చెరువులో వదులుతున్నారు. అక్కడి నుంచి ప్రధాన నిజాంసాగర్ కాలువల ద్వారా, పిల్లకాలువల ద్వారా వివిధ మండలాలలోని చెరువులు నింపి పంటలకు సాగునీరు అందిస్తున్నారు. గుత్ప ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు ఆద్యుడు అంక్సాపూర్ అశోక్‌రెడ్డిగా చెప్పుకోవచ్చు. నాడు 1990 దశకంలో ఎత్తిపోతల పథకం కొరకు ఆయన ఎనలేని కృషిచేసి అప్పటి ప్రభుత్వానికి, అధికారులకు నివేదికలు అందజేశారు. ఎట్టకేలకు గుత్ప ఎత్తిపోతల పథకం మంజూరై రైతులకు సాగునీరు అందిస్తుంది.

కొత్తగా మరో మూడు ఎత్తిపోతల పథకాలు

గత సంవత్సరం ప్రభుత్వం కొత్తగా మరోమూడు ఎత్తిపోతల పథకాలను మంజూరు చేసింది. సుర్బిర్యాల్, చిట్టాపూర్ ఎత్తిపోతల పథకానికి రూ.150 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ లిఫ్ట్ ద్వారా 9వేల 200 ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రణాళికలు రూపొందించారు. అదేవిధంగా మచ్చర్ల ఎత్తిపోతల పథకం మాక్లూర్ మండలంలోని గుంజిలి, చిక్లి ఎత్తిపోతల పథకాలు నిర్మాణంలో ఉన్నాయి. వీటి పనులు పూర్తయితే వందల ఎకరాలకు సాగునీరు అందుతుంది.



టీయూ సౌత్‌క్యాంపస్‌లో సమ్మె చేస్తున్న దృశ్యం

మొక్కలు నాటి కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన

● కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మె

భిక్కనూరు, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్ కాంట్రాక్ట్ అధ్యాపకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరవదిక సమ్మెలో భాగంగా ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించి క్యాంపస్ ఆవరణలో మొక్కలు నాటి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సేవలను గుర్తించి తమకు ఉద్యోగ భద్రత కల్పించి తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు నారాయణ, కాంట్రాక్ట్ అధ్యాపకులు యాలాద్రి, సునీత, నర్సయ్యరమాదేవి, నిరంజన్, వైశాలి, సరిత, శ్రీకాంత్, దిలీప్ పాల్గొన్నారు.

● కొనసాగుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమ్మె

భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో పార్ట్ టైం అధ్యాపకుల సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో బాగంగా మంగళవారం క్యాంపస్ ఆవరణలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జీవో నెం.21ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

కనుమరుగవుతున్న జోడెడ్ల బండ్లు!

● ఎడ్ల బండ్లపై యాంత్రీకరణ ప్రభావం ● రోజురోజుకూ తగ్గుతున్న పశువుల సంఖ్య ● ట్రాక్టర్ల రాకతో వడ్రంగి పరికరాలను మూలన పడేసిన రైతులు

మెండోర, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): బండెనక బండికట్టి.. పదహారు బండ్లు కట్టి ఏ బండ్ల పోతవ్ కొడుకో.. అనే పాట పాడుకుంటూ రైతన్న కాండికి కనెలు దొత్తెలు ఏడ్లకు కట్టి పోటికెలో గొర్రు, నాగలి అందులో పెట్టి ఎడ్లబండిని అందులో పెట్టి నడుపుతుంటే రైతు హుశారే వేరు. తొలకరి కురిసి పంట భూములు పచ్చ చిగురు అలకరించుకునే నుంచి వేసవి కాలంలో పశువుల పెండ తోలే వరకు ఎడ్ల బండ్లే ఆధారం. కానీ నేడు ఆ రైతు రథం కనుమరుగై పోయింది.



జోడెడ్ల బండిపై రైతు

ఇంటి ముందు కానరాని జోడెడ్లు

ఇంటిముందు కడెద్దులు ఎడ్ల బండి ఉంటే వాటిని ఆభరణాలుగా రైతులు భావించేవారు. తొలకరి జల్లులు పడగానే రైతన్నలు వ్యవసాయ పనులకు పండించిన పంటను వేసవిలో ఎరువులను తరలించేందుకు జోడెడ్లబండ్లను ఉపయోగించేవారు. కానీ రానురాను వాటి వినియోగం తగ్గిపోయింది. రైతన్న ఇంటిముందు రాజహంసల ఉండే జోడెడ్ల బండ్లు కనుమరుగయ్యాయి. నేడు పల్లెల్లో ఎక్కడ వెతికినా ఇవి కనిపంచడం లేదు. రైతుల జీవితంలో మమేకమై వారికి చైతన్య రథంలా సేవలందించిన ఎడ్లబండ్లు కనిపించకుండా పోయాయి.

నారు రాజహంసలా ఉండే ఎడ్ల బండ్లు

కట్టె చెక్క, ఇనుముతో రెండు చక్రాలు తయారు చేసి మాడిగేము తొట్లే బదులు రెండు పేరెడు బద్దలు తొట్లె బదులకు ఎనిమిది గడుగలు, కంటికి అటు ఇటు నాలుగు కనెలు రెండు దొత్తెలు కట్టి వారి ఎడ్లను కట్టుకుని పోతుంటే ఆ మజానే వేరు. అప్పట్లో ప్రతీ రైతు ఇంటిముందు కూర్చొని ఆ బండిని, ఆ ఎడ్లను రైతులు చూస్తూ మురిసేవారు. నాడు నలుగురు, ఐదుగురు రైతులు కలిస్తే ఎడ్ల గురించే చర్చించుకునేవారు. ఎడ్లబండి గంటల సవ్వడి వింటే చాలు రోడ్డు వెంట వెళ్లే ఆ ఎడ్లను చూసి మురిసిపోయే రోజులు నాడు ఉండేవి. కానీ నేడు ఆ సవ్వడులు లేకుండా పోయాయి.

కనిపించని ఆ నాటి వైభవం

రానురాను వ్యవసాయ పనుల్లో మార్పులు వచ్చాయి. యాంత్రీకరణ రంగప్రవేశం వచ్చింది. ఎడ్ల పోషణ రైతులు కష్టంగా మారింది. వాటిని పెంచ లేక రైతుకష్టాల్లో కూరుకుపోయాడు. దీంతో జోడెడ్ల బండ్లు మూలానపడ్డాయి. రానురాను చక్రాలు విరిగిపోయాయి. ఇనుము పుచ్చిపోయింది. గతంలో ప్రతీ గ్రామంలో పదుల సంఖ్యలో ఉన్న బండ్లు నేడు ఒకటి రెండు కనిపిస్తున్నాయి. అవి కూడా మూలాన పడే అ వకాశం ఉన్నాయి. అప్పట్లో ప్రతీ రైతు ఇంట్లో ఉండే ఎడ్లబండ్లు వ్యవసాయ పనుల్లో రైతులకు ఎంతో సేవలించేవి. తొలకరి జల్లులు పడ్డనుంచి ధాన్యాలు తరలించే వరకు ఎంతో ఉపయోగపడేవి. ఎడ్లబండ్లు లేనివారు ఇతర రైతుల వద్ద ఉన్నవాటిని కిరాయి మాట్లాడుకొని వ్యవసాయ సామగ్రిని తరలించుకునేవారు .

జోడెడ్లు బండ్లుపోయే.. ట్రాక్టర్లు వచ్చే

ఎడ్లబండ్లు కనుమరుగవ్వడానికి ప్రధాన కారణం. యాత్రీకరణ ప్రతీ గ్రామంలో ట్రాక్టర్లు వచ్చేశాయి. వ్యవసాయ పనులకు ఉపయోగప డుతున్నాయి. చాలా సమయం ఆదా అవుతుంది. దీంతో రైతులు ఎడ్లబండ్లను పక్కకు పెట్టి ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. దీంతో ఎంతో చరిత్ర ఉన్న ఎడ్ల బండ్లు కనిపించకుండా పోయాయి. నాడు రైతులు వడ్రంగి వద్దకు టేకు కలప తీసుకచ్చి ఎడ్లబండ్లను వడ్రంగులతో తమకు నచ్చిన విధానాలతో తయారు చేయించుకునేవాళ్లు కాలక్రమేణా యాంత్రీకరణ ప్రభావంతో ట్రాక్టర్లు పెరగడంతో వ్యవసాయ పనుల్లో ట్రాక్టర్ల వల్ల పెట్టుబడులు ఎక్కువగా అవుతుండటంతో రైతన్నలకు ఒక్కప్పటి ఎడ్ల బండ్ల జ్ఞపకాలు గుర్తుకు వస్తున్నాయి.

ఇప్పుడన్నీ యంత్రాలతోనే పనులు

● మిట్టపల్లి వెంకట్‌రెడ్డి, మెండోర



నాడు జోడెడ్లతో వ్యవసాయ పనులు చేసేవాళ్లం. వ్యవసాయం చేస్తే ఖర్చు తక్కువ అయ్యేది. నేడు అటువంటి జోడెడ్లు కనుమరుగవడంతో ప్రతీ పని యంత్రాలతో వ్యవసాయ పనులుచేస్తున్నాం. దీంతో వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు. నేటి కంటే నాటి వ్యవసాయమే బాగుండేది. ప్రభుత్వం స్పందించి రైతులకు మేలుపడే యంత్రాలు సబ్సిడీలు అందించాలి.

రైతులకు అవసరమైన యంత్రాలు ఇవ్వాలి

● చిట్యాల వెంకట్‌రెడ్డి, మెండోర



నాడు జోడెడ్లు, వడ్రంగి, కుమ్మరి వాళ్లు చేసే యంత్రాలతో వ్యవసాయం చేసేవాళ్లం. అటువంటిది నేడు కనుమరుగు అవడంతో యంత్రాలతో చేస్తున్నాం. ప్రస్తుతం వ్యవసాయం చేయాలంటే రైతుకు భారంగా మారింది. పెట్టుబడి కూడా రావడం లేదు. ఎందుకంటే ఏ పని చేయాలన్నా యంత్రాలతో చేయాల్సి వస్తోంది. పంట విక్రయించడానికి వెళితే గిట్టుబాటు ధర రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రైతులకు ఉపయోగపడే యంత్రాలు అందుబాటులోకి తీసుకురావాలి.



నాడు ఎడ్లను అరక కట్టి దున్నుతున్న రైతు



వ్యవసాయ పనుల కోసం భూమి దున్నే యంత్రాన్ని సిద్ధం చేస్తున్న రైతులు



నేడు ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన

ఎడపల్లి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని లలితా సహస్రనామ కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నటరాజ్ గౌడ్, మల్లాగౌడ్, ఎల్లాగౌడ్, రమణా గౌడ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

సంక్షేమం పట్ల అవగాహన లేని ముఖ్యమంత్రి

● మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల సంక్షేమం, బాధల పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి కనీస అవగాహన లేదని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించారు. మంగళవారం పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే ప్రజల ఆగ్రహానికి గురైందని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు సైతం అమలు చేయలేక చేతులెత్తేశారని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెళ్లిపోయిన నాయకులను తిరిగి పార్టీలో చేర్చుకునే ప్రసక్తేలేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని అనతికాలంలోనే అధికారంలోకి వస్తుందని తెలిపారు. 24న చలో వరంగల్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుంబాల రవియాదవ్, కృష్ణాజీరావు, కాసర్ల స్వామి, పిట్ల వేణు, లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, బలవంతరావు, లింగారావు, జగదీష్ యాదవ్, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నుంచి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోం

భిక్కనూరు: బీఆర్ఎస్ నుంచి వెళ్లిన వారిని ఎట్టి పరిస్థితిల్లో తిరిగి పార్టీలోకి తీసుకోబోమని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. మంగళవారం వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన పార్టీ రజతోత్సవ మహాసభ కార్యక్రమంపై భిక్కనూరు మండల కేంద్రంలో పార్టీ మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, భూంరెడ్డి, శ్రీనివాస్, తునికి వేణు, సాయిరెడ్డి, నర్సారెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదగిరి, రాజిరెడ్డి, రాజమౌళి, సుల్తానా, అంద్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

గాంధారి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని బుర్గుల్ గ్రామంలో సోమవారం సాయంత్రం అంగన్‌వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న కులకర్ణి రుక్మిణిబాయి పదవి విరమణ పొందడంతో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శివాజీరావు మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అన్నారు. గ్రామంలో సుదీర్ఘంగా 37 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్రీరాం, రవీందర్, వీడీ చైర్మన్ లింగం,రాజులు, శంకర్‌రావు, శ్రీనివాస్‌రావు, అనంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు రూ.5వేల పింఛన్ అందించాలి

మాచారెడ్డి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): బీడీ కార్మికులందరికి రూ.5వేల పింఛన్ అందించాలని నూతన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంగి సత్యం అన్నారు. మంగళవారం పాల్వంచ మండలంలోని మంథన్ దేవునిపల్లి గ్రామంలో బీడీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈపీఎఫ్‌వో నుంచి బీడీ కార్మికులకు 700 నుంచి 800 వరకు పెన్షన్ అందిస్తున్నారని దీనిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.5 వేలకు పెంచాలని అన్నారు. ప్రతీ మండల కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యాన్ని కల్పించి బీడీ కార్మికులకు వైద్య సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సుమారు 7లక్షల మంది కార్మికులు ఉన్నారని వారి సమస్యల పోరాటానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, రాజమణి, సుగుణ, రాధ, బాలమణి, లక్ష్మి, రాజమణి, రాజవ్వ, కళావతి తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూరులో పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రైతులు పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి

భిక్కనూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): పాడి రైతులు భిక్కనూరు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు అన్నారు. మంగళవారం భిక్కనూరులో ఏఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పశువైద్యాధికారి దేవేందర్ మాట్లాడుతూ ఈ శిబిరంలో భాగంగా గొర్రె, మేకలకు గాలికుంటు టీకాలు, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ చికిత్సలు, దూడలకు నట్టల నివారణ మందులు, సాధారణ చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

మద్నూర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ.వి.నర్సాగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరో తరగతిలో వంద సీట్లకు గాను ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు హాల్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని, డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయం కంటే అరగంట ముందు పరీక్షా కేంద్రం (మెనూర్ మోడల్ స్కూల్, మద్నూర్)కు హాజరు కావాలని తెలిపారు.

జొన్న కొనుగోలు పరిమితి పెంపు

మద్నూర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : జుక్కల్ నియోజకవర్గంలోని జొన్న రైతులకు ఊరట లభించింది. ఇప్పటి వరకు ఎకరాకు ఎనిమిది క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తున్న జొన్నల పరిమితిని ఎకరాకు 14 క్వింటాళ్లుగా పెంచే దిశగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో చర్చించి కృషి చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మద్నూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఫొటోలకు క్షీరాభిషేకం చేశారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ పాలనపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిల్ రిజల్ట్

నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిల్ రిజల్ట్ వచ్చినట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నరేందర్ తెలిపారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రానికి నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైంది. 2024-25 విద్యా సంవత్సరంలో కళాశాలలను ప్రారంభించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో వివిధ గ్రూపులకు చెందిన 45 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45 మంది విద్యార్థులు పరీక్షల్లో ఫేయిల్ అయినట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నరేందర్ తెలిపారు.

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు



మానస, ఎంపీసీ 929/1000



అంకిత, బైపీసీ 965/1000



బి.అంజలి, ఎంపీసీ 912/100



కె.హారిక,ఎంపీసీ 446/470

బీర్కూర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు విడుదల అయ్యాయి. అయితే బీర్కూర్ మండలంలో బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహాత్మా జ్యోతిబాపూలే, కస్తూర్బా గాంధీ పాఠశాలలకు చెందిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పరీక్షా ఫలితాల్లో తమ సత్తాను చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 56 మందికి 41 మంది, ద్వితీయ సంవత్సరంలో 49 మందికి 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మానస ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 929/1000లు సాధించి టాపర్‌గా నిలిచింది. కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 44కు 39 మంది, ద్వితీయ సంవత్సరంలో 55కు 55 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. అంకిత బైపీసీ ద్వితీయ సంతవ్సరంలో 965/1000 మార్కులు సాధించింది. మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 40 మందికి 39 మంది, ద్వితీయ సంవత్సరంలో 45 మందికి 44 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ప్రేమ్‌సింగ్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 964/1000 మార్కులు సాధించి టాప్‌గా నిలిచాడు.

నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 102 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఆయన తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 67 మంది పరీక్షలకు హాజరు కాగా అందులో 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ సెకండియర్‌లో కళాశాలకు చెందిన ఎంపీసీ విద్యార్థిని బి.అంజలి 912/1000 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచిందన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని కె.హారిక 446/470 మార్కులు సాధించినట్లు ఫస్ట్ ఇయర్‌లో టాపర్‌గా నిలిచినట్లు ఆయన తెలిపారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు చెందిన మాలోత్ అఖిల్ ఎంపీసీ ఇంటర్ మొదటి సంవత్సరంలో 416 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. సెంకడ్ ఇయర్ బైపీసీ విభాగంలో అశ్విని



అశ్విని, బైపీసీ 949/100



అర్చన, ఎంపీసీ 957/1000



సుపర్ణ, ఎంపీసీ 970/1000



హర్షిక, ఎంపీసీ 957/100

949 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి మంగళవారం తెలిపారు. ఎల్లారెడ్డి ఆదర్శ కళాశాలకు చెందిన విద్యార్థి దిల్ నాజ్ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 959 మార్కులు, ఎంపీసీలో అర్చన 957 మార్కులు సాధించారు. ప్రథమ సం వత్సరంలో బైపీసీ విభాగంలో గణేష్ 394, ఎంపీసీ విభాగంలో 383 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చదివి కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మార్కులు సాధించినందుకు స్థానికులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

బాన్సువాడ: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఠాగూర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రభంజనం కనబర్చారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో ఎస్.కె. మలైక కీనన్ 985/1000, సీఈసీ విభాగంలో శివకుమార్ 944/1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో స్వాతి చందన 448/470, సాహిత్య 447/470 , బైపీసీ విభాగంలో స్రవంతి 409/440, సీఈసీలో సిద్దు 429/500 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు.

రామారెడ్డి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 64 మంది విద్యార్థులు హాజరు కాగా 20మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించినట్లు మంగళ వారం కళాశాల ప్రిన్సిపల్ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ జి. రమాకాంత్ వెయ్యికి గాను 906 మార్కులను, బైపీసీ నుండి కే. సింధుజ వెయ్యి మార్కులకు 914 మార్కులను, సీఈసీ పి. మహేందర్ వెయ్యికి గాను 530 మార్కులను సాధించినట్లు వివరించారు. కాగా మొదటి సంవత్సరంలో 40 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా పదిమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ కే. రాఘవి 470 మార్కులకు 301 మార్కులను, బైపీసీ గ్రూప్ పి. మానస 440 మార్కులకు 348 మార్కులు సాధించినట్లు తెలిపారు. మిగిలిన విద్యార్థులు త్వరలో జరగబోయే సప్లిమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణత అయ్యేలా కృషి చేస్తామని ఆయన వివరించారు.

లింగంపేట: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లింగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 95శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో టాపర్‌గా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నరెందర్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 104మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 98మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలియజేశారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో జిల్లాలో 75శాతం ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలియజేశారు. మొదటి సంవత్సరంలో 124మంది పరీక్షలు రాయగా 92మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో కళాశాల టాపర్‌గా బైపీసీలో మహమ్మద్ నియాజొద్దీన్ 908 మార్కులతో, అయేషా 907మార్కులతో, ఎంపీసీలో 804 మార్కులతో అక్షయ, అతిథులు, సీఈసీలో నవీన్‌కుమార్ 626 మార్కులతో, నందకిషోర్ 609 మార్కులతో టాపర్లుగా నిలిచారని ఆయన అన్నారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో స్వేత 397మార్కులతో, అశ్విని 375మార్కులతో, బైపీసీలో మనోజ్ఞ 384మార్కులతో, నందిని 362మార్కులతో, సీఈసీలో జాన్సన్ 352మార్కులతో, సంపత్‌కుమార్ 322మార్కులతో టాపర్లుగా నిలిచినట్లు ఆయన తెలియజేశారు. టాపర్లను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. కస్తూర్బాలో జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 49మందికి 49మంది ఉత్తీర్ణత సాధించారని, మొదటి సంవత్సరంలో 95శాతం ఉత్తీర్ణత సాధించారని ఎస్‌వో తెలిపారు.

దోమకొండ: మండలంలోని కేజీబీవీలోని విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మంగమ్మ మంగళవారం తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో బీ. శ్రావ్య 454/470, మృదుల 444/470, బైపీసీ ఫస్టియర్‌లో నవనీత 365/470, సెకండీయర్ బైపీసీ రజని 888/1000, ఎంపీసీలో ఎం. శ్రావ్య 837/1000 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ శంకర్ మంగళవారం తెలిపారు. సీఈసీ ఫస్టియర్‌లో పి. గాయత్రి 454, సీఈసీ సెకండీయర్‌లో నిఖిత 614 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

భిక్కనూరు: మండలంలోని అంతంపల్లి గ్రామానికి చెందిన వలకొండ చర్విత ఎంపీసీ విభాగంలో(రెండవ సంవత్సరంలో) 995మార్కులు సాధించగా, భిక్కనూరు పట్టణానికి చెందిన ఎంపీసీ విభాగంలో(మొదటి సంవత్సరంలో) 466మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. వీరిని ఆయా గ్రామాల ప్రజలు, తల్లిదండ్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

సదాశివనగర్: సదాశివనగర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ రాజారెడ్డి తెలిపారు. బైపీసీ ప్రథమసంవత్సరం చదువుతున్న సాయిథి 434,ఎంపీసీ విద్యార్థి బల్లపూజ 445,సీఈసీ చదువుతున్న సింధు 477 సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో చదువుతున్న విద్యార్థులు సుపూర్ణ 970,బైపీసీ మంగళిహర్షిక 957, అర్కల దీక్షిత 909 మార్కులు సాధిం చారని తెలిపారు.

అంతర్ జిల్లా నేరస్తుడి అరెస్టు

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి):గత రెండు, మూడు సంవత్సరాలుగా వివిధ జిల్లాలలో తాళం వేసిన ఇండ్లలో దొంగతనాలు చేస్తున్న అంతర్ జిల్లా నేరస్తుడు పందిగోటి రామును అరెస్టేసినట్లు ఏఎస్పీ చైతన్యరెడ్డి తెలిపారు. మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వివిధ జిల్లాలలో తాళంవేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి ఇండ్లలోని బీరువాలలో ఉన్న విలువైన బంగారం,వెండి ఇతర వస్తువులను దొంగిలించాడని తెలిపారు. దేవునిపల్లి పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసు ఆధారంగా విచారణ చేపట్టగా రాముతో పాటు అతనికి సహకరించిన మరో ఐదుగురిని అరెస్ట్‌చేశామని తెలిపారు. దొంగిలించిన వస్తువులను తన స్నేహితుల సాయంతో బంగారపు షాపు యాజమానులకు అమ్మి మద్యం తాగుతూ,పేకాట ఆడుతూ జల్సాచేస్తుంటాడని తెలిపారు. వీరి వద్ద నుండి 6తులాల బంగారు ఆభరణాలు, అరకిలో వెండి అభరణాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో మల్లేష్, నవీన్, శ్యాంలాల్, రాజారాం, గౌతమ్ చౌదరిలు ఉన్నారని తెలిపారు.

పేదవారికే ఇందిరమ్మ ఇళ్లు

దోమకొండ, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి):ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ నాయకులు పిరంగి రాజేశ్వర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విధానం మొదటగా అద్దెకున్న, పూరిగుడిసెల్లో నివసించే కుటుంబాలకు ప్రాధన్యత ఉంటుందన్నారు. ఒక రేషన్ కార్డు ఒకటే ఇంటికి వర్తిస్తుందని ఎలాంటి పైరవీలకు తావులేకుండా ఆన్‌లైన్ సిస్టం ద్వారా మంజూరైన వారికి పనులు చేపట్టేందుకు అధికారులు పరిశీలించి చర్యలు చేపడతారని ఆయన తెలిపారు.

డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయండి

బాన్సువాడ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలం దేశాయిపేట ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు గురువారం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోచారం మాట్లాడుతూ బాన్సువాడ మారుమూల ప్రాంతాలు కావడంతో ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లలేక చదువులను మధ్యలోనే ఆపేవారానికి అన్నారు. బాన్సువాడలో డిగ్రీ కళాశాల కోసం ఎంతో కృషి చేశానని, 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని నెంబర్ వన్ కళాశాలగా బాన్సువాడ కళాశాల కొనసాగుతుందన్నారు. కళాశాల అంచలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయిలోనే పేరు సాధించిన ఘనత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతున్నట్లు ఆయన సిల్వర్ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి, అదేవిధంగా పూర్వ విద్యార్థులకు ముఖ్య అతిథులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యల హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాలస్వామి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, బీర్కూరు ఏఎంసీ చైర్మన్ శ్యామల, నాయకులు కృష్ణారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

బీర్కూర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ గ్రామ సమీపంలోని మంజీరా నదిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు బీర్కూర్ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి 7 వేల 7 వందల నగదు, ఆరు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసు కున్నారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజు హెచ్చరించారు.

బీర్కూర్‌లో కారు, ఆటో ధ్వంసం

బీర్కూర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని మేకల రాజు అనే వ్యక్తికి చెందిన కారు, ఆటోలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మేకల రాజు అనే వ్యక్తి సోమవారం రాత్రి రోజు లాగే తన కారు, ఆటోలను ఇంటి బయట నిలిపి ఉంచా డు. అయితే రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కారు ఆటోలను ధ్వంసం చేశారు. బాధితుడు మంగళవారం బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనలో సుమారు రెండు లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

గోశాల ఆవులపై కుక్కల దాడి

మద్నూర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లక్ష్మీనారా యణ మందిర ఆవరణలో ఉన్న గోశాలలో కుక్కల దాడిలో పలు ఆవులు గాయపడినట్లు గోశాల చైర్మన్ సంజయ్ తెలిపారు. గోశాలకు చుట్టూ కంచె వేశామని అయినప్పటికీ కుక్కలు కంచెపై నుం చి లోపలికి వచ్చి ఆవులపై దాడి చేస్తున్నాయని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి కంచె ఎత్తు పెంచే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందజే యాలని కోరారు.

మే నెలలో అంగన్‌వాడీలకు సెలవులు ఇవ్వాలి

దోమకొండ, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి):మే నెలలో అంగన్‌వాడీ టీచర్లు, మినీ టీచర్లు, హెల్పర్లకు సెలవులు ఇవ్వాలని కోరుతూ మంగళవారం దోమకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సెక్షన్ అధికారికి అంగన్‌వాడీ టీచర్లు వినతిపత్రం అందజేశారు.24న కామారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బాబాయి పాల్గొన్నారు.

మెంగారంలో పశువైద్య శిబిరం

లింగంపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మెంగారంలో మంగళవారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యురాలు హన్నా జోనస్ పశువులకు ఎఫ్ఎమ్‌డీ వ్యాక్సినే షన్ వేశారు. మొత్తం 35పశువులకు వ్యాక్సిన్ వేసినట్లు ఆమె తెలియజేశారు. 15మేకలు, 20గేదలకు టీకాలు వేసినట్లు ఆమె తెలియజేశారు. ప్రతీ రైతు తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

సిద్ధరామేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

భిక్కనూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో మంగళవారం సహాయ కమీషనర్ విజయ రామారావు సమక్షంలో లెక్కించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ మాట్లాడుతూ నాలుగు నెలల హుండీ లెక్కించగా రూ.3,63,562ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కాగా ముందుగా ఆలయంలో స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్, ఆలయ పునఃనిర్మాణ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చెరి మైసమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారరు. ఆలయానికి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా కొచ్చేరి మైసమ్మ తల్లి అని అన్నారు. అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సహా పంక్తి భోజనాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది లేక అంబులెన్స్‌లో ప్రసవం

● ఆసుపత్రి తలుపులు మూత

● సిబ్బంది కోసం గంట పాటు నిరీక్షణ

లింగంపేట, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంగళవారం మూసి ఉండడంతో ప్రసవం కోసం వచ్చిన గర్భిణి నానా తిప్పలు పడి గంటపాటు ఆసుపత్రి ముందు 108లో వేచి ఉన్నారు. 108లోనే పండంటి బాబుకు జన్మనిచ్చిన తల్లి. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన పోచమ్మకాడి వర్షకు పురిటి నొప్పులు రావడంతో 108కు ఫోన్ చేశారు. వర్షను 108లో లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా ఆసుపత్రి తలుపులు మూసి ఉండడంతో వారు వైద్యురాలు హిమబిందుకు ఫోన్ చేయగా ఆమె మెటర్నిటీ లీవ్ ఉన్నానని నా స్థానంలో మరో వైద్యురాలు వచ్చిందని ఆమెకు ఫోన్ చేయాలని చెప్పగా ఆమెకు ఫోన్ చేయగా వస్తున్నాను అని చెప్పడంతో గంటపాటు ఆసుపత్రి ముందు వేచి ఉన్నప్పటికీ కనీసం అంటెండర్ కూడా రాలేదని వారు తెలియజేశారు. వర్షాకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 అంబులెన్స్‌లోనే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు వారు తెలిపారు. తల్లి నీరసంగా ఉండడంతో వారు 108లోనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ఉన్నతాధికారులు ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



అంబులెన్స్‌లో ప్రసవించిన దృశ్యం



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - గుడ్ బ్యాడ్ అగ్లీ
ప్రియా 70 - జాక్
ప్రియా 35 - అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి

బాన్సువాడ

మహేశ్వరి - ఓదెల 2
వెంకటేశ్వర - ఒక్కడు



చికెన్ ధరలు

రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

